

# ప్రేమ మహల్

ఎన్. శివనాగేశ్వరరావు

"చిన దొరా! నేను తెచ్చిన ఏ సంబంధమూ ఆనందమయికి నచ్చడంలేదు. అసలు మనువే వద్దని కంటనీరు పెట్టుకుంటున్నది. ఏం చేయాలో పాలుపోవడం లేదు" అని చెప్పిన ధర్మదాసు వంక సాలోచనగా చూసాడు చంద్రకాంత్.

ధర్మదాసు భుజంమీది కండువా చేతిలోకి తీసుకుని రెండు చేతులూ కట్టుకుని వినయంగా నిలబడి ఉన్నాడు.


"ఆమె మనసులో ఏముందో తెలుసుకో!" అన్నాడు చంద్రకాంత్. "దాని మనసు చాలా లోతయినది చినదొరా! అందులో ఏముందో తెలుసుకోవడం కష్టం" అన్నాడు ధర్మదాసు.

"నేను తెలుసుకునే ప్రయత్నం చేస్తాను. నీవు బాధపడకు" ఓదార్చాడు చంద్రకాంత్. ధర్మదాసు అతనికి దండం పెట్టి అక్కడ నుంచి నిష్క్రమించాడు.

చంద్రకాంత్ ఆ విశాలమైన మహల్‌లో అటూ, ఇటూ పచార్లు చేయసాగాడు. ఆ మహల్ గోడలు రంగు పోయి కళా విహీనంగా ఉన్నాయి. గోడలకు అలంకార ప్రాయంగా తగిలించిన తైల వర్ణ చిత్రాలు గతవైభవానికి ప్రతీకలుగా ఉన్నాయి.

ఆ హాల్లోని గోడకు పెద్ద పులి శిరస్సు ఒకటి తగిలించబడి ఉంది. పులి చర్మానికి లోపల గడ్డి కుక్కి, కళ్ళ స్థానంలో గాజు గోలీలు పెట్టారు. అది నిజమైన పులి శిరస్సులానే సహజంగానూ, గంభీరంగానూ ఉంది. దాన్ని చంద్రకాంత్ తండ్రి అంటే పెద్ద రాజావారు వేటాడి చంపారు. ఆ పులి శిరసు ప్రక్కనే పాత కాలం నాటి తుపాకీ ఒకటి గోడకు బిగించబడి ఉంది.

హాల్లోని మరో గోడకు, డాలు... దానికి ఇరు ప్రక్కలా రెండు కత్తులూ అలంకార ప్రాయంగా తగిలించబడి ఉన్నాయి.



చంద్రకాంత్ మహల్ బయటకు వచ్చాడు. దూరాన క్రిష్ణానది మనోహరంగా దర్శనమిస్తుంది. అతనికి పాతికేళ్ళ వయసు మించదు. మంచి స్ఫురద్రూపం భగవంతుడు అతనికిచ్చిన వరం. అతన్ని ఒక్కసారి చూసిన వారు చాలా కాలం మరచిపోలేరు.

చంద్రకాంత్ మహల్ ప్రాకారం దాటి బయటికి వచ్చాక, ఓ సారి వెను తిరిగి మహల్ వంక చూసాడు. రంగు మాసిపోయి, అక్కడక్కడా నెర్రెలిచ్చి, కొన్ని చోట్ల పెచ్చులూడిన మహల్ ఎప్పటిలానే అతని హృదయాన్ని బాధపెట్టింది.

పోషణలేని మహల్ రాజసం కోల్పోయిన మహారాజులా ఉంది. అయినా దానిలో ఠీవి, దర్పం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. మహల్ పాడుబడినా అందులోని తోట మాత్రం పచ్చగానే ఉంది. అందుకు కారణం ధర్మదాసు. అతనాతోట అందాన్ని నిలపడానికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాడు. పాడు బడిన మహల్, ఆ తోట చల్లదనంతో కాస్తంత సేద తీరుతుంటుంది.

చంద్రకాంత్, క్రిష్ణానది దిశగా మెల్లగా అడుగులు వేయసాగాడు. సాయం వేళ క్రిష్ణానది మీదుగా వస్తున్న గాలి చల్లగా ఉంది. సన్నగా వినవస్తున్న అలల సవ్వడి వినసొంపుగా ఉంది.

చంద్రకాంత్ మదిలో ఆనందమయి రూపు మెదిలింది. ఒక ఆనందానుభూతి తమ వెల్లాపాకింది. అంతవరకూ హృదయంలో నిలిచిన అశాంతి మటుమాయమయింది. ఆనందమయి ధర్మదాసు కూతురు. చంద్రకాంత్ చిన్ననాటి నేస్తం.

చంద్రకాంత్ చిన్నతనంలో ఆ మహల్ రంగరంగ వైభవంగా ఉండేది. అతని తండ్రి భూపతి వర్మను ఊరి జనం 'రాజావారు' అని పిలిచేవారు.

మహల్ ఎప్పుడూ రాజావారి బంధుగణంతో, స్నేహితులతో, నౌకర్లతో కళకళలాడుతూ ఉండేది. విందులు.... వినోదాలతో రాజావారికి క్షణం తీరిక ఉండేది కాదు.

పేకాట.... గుర్రపు రేసులు అంటే రాజావారికి మహా పిచ్చి. వందల ఎకరాల ఆస్తిని అలానే తగలబెట్టేసారు.

పేదవాడికి కాస్తంత సహాయం చేయడం మాత్రం రాజావారికి గిట్టేది కాదు. పేదవారంటే అతనికెంతో చులకన భావం. వాళ్ళ నీడ కూడా తన మీద పడనిచ్చే వాడు కాదు. వాళ్ళనసలు మనుష్యులుగా చూసేవాడు కాదు. ఊరు అతనికి దూరంగా మసలేది.

చంద్రకాంత్ పట్నంలో కాలేజీ చదువు పూర్తి చేసుకుని వచ్చేసరికి రాజావారి ఆస్తంతా హారతి కర్పూరంలా హరించుకుపోయింది.

ఆస్తి పోయినా మహల్ మిగిలిందంటే కారణం- చంద్రకాంత్ తాతగారు ముందు చూపుతో మహల్ మనవడి పేరున పెట్టడమే!

ఆస్తి పోయాక రాజావారు ఎక్కువ కాలం బ్రతకలేదు.

రాజావారు కన్ను మూసే ముందు కొడుకును చేరబిలిచి "చంద్రకాంత్! ఈనాడు మనకు ఆస్తి లేకపోవచ్చు. కానీ వంశ ప్రతిష్ఠ ఉంది. దానికి మచ్చ తెచ్చే పని చేయకు. మన ఒంట్లో ప్రవహిస్తున్నది రాజవంశీయుల రక్తం. అందుకే అంతస్తుల తారతమ్యం ఎన్నటికీ మరువకు" అని చెప్పాడు.

ఆ మాటలు చంద్రకాంత్ హృదయంపై బలంగా ముద్రపడిపోయాయి. తండ్రి మరణించినా, చంద్రకాంత్ అతని చివరి మాటలు మరచిపోలేదు.

రాజావారు మరణించినప్పుడు మహల్ బాధపడింది గాని ఊరు బాధ పడలేదు.

చంద్రకాంత్ కూడా అంతస్తుల తారతమ్యం పాటించాడు. ఊరు అతనికి కూడా దూరంగా జరిగింది. ఆ ఒంటరితనంలో అతన్ని సేద తీర్చింది హృదయంలో దాచుకున్న ఆనందమయి రూపమే!

చంద్రకాంత్ ఆలోచనలతో క్రిష్ణ ఒడ్డుకు చేరాడు. అక్కడ శివాలయం ఉంది. అర్చకుడు, చంద్రకాంత్‌ను చూసి వినయంగా నమస్కరించాడు.

చంద్రకాంత్ దైవదర్శనం చేసుకున్నాడు. "భగవాన్! నా మనసుకి శాంతి నివ్వు. మంచితోడు నివ్వు" అని ప్రార్థించాడు. ఆలయం బయటకు వచ్చి క్రిష్ణ ఒడ్డున మెట్లమీద కూర్చున్నాడు. నదిలోని స్వచ్ఛమైన నీరు మెల్లగా వచ్చి మెట్లను తాకి మరలా వెనుతిరుగుతున్నది.

అతని ఆలోచనలు మరలా ఆనందమయి వైపు సాగాయి.

బాల్యంలో చంద్రకాంత్‌కున్న సిరిసంపదలు అతనికి స్నేహితులను లేకుండా చేశాయి. తన ఈడు పిల్లలు ఆనందంగా ఆడుకుంటుంటే చంద్రకాంత్ మహల్ మీద నుంచి చూసి దిగులు పడేవాడు. ఆ పసి హృదయం ఆవేదనను ఎవరూ పట్టించుకునే వారు కాదు.

ధర్మదాసు, రాజావారి దగ్గర తోటమాలిగా పని చేసేవాడు. అతని తాత ముత్తాతలు కూడా అక్కడ కొలువులోనే జీవితాలు వెళ్ళబుచ్చారు.

ధర్మదాసు కూతురైన ఆనందమయి అందంగా, అంతకు మించి చలాకీగా ఉండేది. అంతస్తుల తేడా తెలియని ఆ పసి బాలిక చిన్న రాజాతో జట్టు కట్టాలని తహతహలాడేది.

ఆడుకోవడానికి ఓ చిన్న నేస్తం దొరికే సరికి చిన్న రాజా ఆనందానికి అవధులు లేకపోయాయి. వాళ్ళిద్దరూ తోటలో స్వేచ్ఛగా ఆడుకునేవారు.


చంద్రకాంత్, ఆనందమయితో ఆడుకోవడం రాజావారు గమనించారు. అయితే ధర్మదాసు మీదనున్న అభిమానం వల్లగానీ, చంద్రకాంత్ పసివాడన్న భావం వల్లగానీ ఆనందమయితో స్నేహాన్ని అడ్డగించలేదు.

చదువు.... ఆనందమయి స్నేహం.... ఆ అమ్మాయితో ఆటపాటలు చంద్రకాంత్ జీవితం ఆనందంగా సాగిపోయింది. వసంతాలు గడిచాయి.

వారిరువురూ యౌవన ప్రాంగణంలోకి అడుగెట్టారు. ఆనందమయి రూపం తీర్చిదిద్దినట్లు ఒంపు సొంపులు సంతరించుకుంది. యవ్వనం విరబూసింది.

## కామన్ సెన్స్

"నాకెందుకో భగత్‌సింగ్ అంటే చాలా ఇష్టం. దేశంకోసం పోరాడిన వ్యక్తుల్లో భగవత్‌సింగ్ ఆవేశం నాకు నచ్చింది. అందుకే 'భగత్' మీద స్క్రిప్ట్ గత రెండు సంవత్సరాలుగా ప్రిపేర్ చేస్తున్నాను. ఇది కామన్‌సెన్స్ విషయం. నేను ఈ స్క్రిప్ట్ మీద కూర్చున్నానని తెలిసి పోటీ పడ్డం దేనికి? అంటున్నాడు సన్ని. (ఇదే ప్రశ్న 'సంతోష్' వేస్తున్నాడు)



ఆనందమయి పైట వేయడం గమనించిన రాజావారు, ధర్మదాసుతో 'నీ కూతుర్ని మరిక మహల్లోకి రానీయకు' అని స్పష్టంగా చెప్పేసాడు. చంద్రకాంత్ మరలా ఒంటరివాడయ్యాడు.

చంద్రకాంత్‌కు గురువులు ఇంటికి వచ్చే పాఠాలు చెప్పేవారు. అతను ఎస్సెల్సీ పరీక్ష ప్రయివేటుగానే వ్రాసి పాసయ్యాడు.

కాలేజీ చదువుకు పట్నం వెళ్ళ వలసి వచ్చింది.

వెళ్ళే ముందు ఒక్కసారి ఆనందమయిని చూడాలని ఆరాట పడ్డాడు. చంద్రకాంత్ చదువు కోసం పట్నం వెళ్తున్న సంగతి ఆనందమయికి తెలిసింది. ప్రియ నేస్తం మనసు ఎరుకే కాబట్టి క్రిష్ణ ఒడ్డున వేచింది.

చంద్రకాంత్ ఆమెను కలిసాడు. ఇద్దరూ చాలా సేపు మాటాడుకోలేదు. చిన్నప్పటి నుంచి ఆడిన ఆటలు.... పాడిన పాటలు.... చేసిన అల్లరి.... మధురమైన ఆ స్నేహాన్ని మననం చేసుకున్నారు.

"నన్ను మరచిపోవు కదూ!" అంది ఆనందమయి. చంద్రకాంత్ శిరసు పైకెత్తి ఆమె వంక చూసాడు. అతని కన్నుల మూగ బాస ఆమె చదవగలిగింది.

మసక చీకటి కమ్మింది. చీకటి పార ద్రోలుతూ చంద్రుడు వెన్నెల వాన కురిపించసాగాడు.

వెన్నెల.... ఎదురుగా ఆనందమయి.... క్రిష్ణ ఒడ్డున ఆ ఏకాంత సమయం.... చంద్రకాంత్‌కి అనిర్వచనీయమైన ఆనందానుభూతి కలిగింది.

చంద్రకాంత్, ఆనందమయి చేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా ముద్దాడాడు. ఆనందమయి శరీరం ఆనందంతో పులకించింది.

"దమయీ! ఈ క్షణం తలుచుకుంటూ నీ ఎడబాటు భరిస్తాను" అని చంద్రకాంత్ వెను తిరిగాడు. ఆనందమయి కన్నుల నిండుగా క్రిష్ణ.

ఆ తరువాత వారిరువురూ ఒకరినొకరు చూసుకున్నది రాజావారు మరణించిన సమయాన్నే!

తండ్రి మరణం చంద్రకాంత్ నెంతగానో కృంగదీసింది. ఆవేదనతో తల్లడిల్లిపోతున్న సమయాన ఆనందమయి అతన్ని కలిసింది. 'రాజా బాబూ! బాధపడకు. మరణం బారి నుంచి ఎవరు తప్పించుకోగలరు? ధైర్యం వహించు' అని ఓదార్చింది.

ఆ సమయాన ఆనందమయి దర్శనం..... ఆమె ఓదార్పు..... చంద్రకాంత్ హృదయానికి ఊరట, బలాన్నిచ్చాయి.

ఆ తరువాత ఆర్థిక పరమైన చిక్కులు, ఋణదాతల పరుషవాక్యాలు, నౌకర్లు ఒకరి తరువాత ఒకరు మహల్ని విడిచి పోవడం, చంద్రకాంత్‌ను కృంగదీసాయి. గ్రామస్తులు అతను కనిపిస్తే ప్రక్కకు తప్పుకునే వాళ్ళు. అది గౌరవమో, అసహ్యమో చంద్రకాంత్‌కి తెలియలేదు. హృదయం నిండా అశాంతి.


మనసు వేదనా భరితమయినప్పుడు అతను ఆనందమయిని తలచుకునేవాడు. మనసుకు ఓదార్పు లభించేది.

"దాసూ! దమయి కుశలమే కదూ!' అని వాకబు చేసేవాడు. కుశలమే చినదొరా! తనెప్పుడూ మీ గురించే విచారిస్తుంటుంది' అని చెప్పేవాడు

## నో ప్రోబ్లెమ్!

రియాదేవ్ వర్మకీ, జాన్ అబ్రహమ్‌కీ మధ్య గొడవలు చిలికి చిలికి గాలివానయ్యాయి. రియా ఈ విషయమై మాట్లాడుతూ "-జాన్‌తో గొడవ పడేటంత సీనేంలేదు. హ్యాపీగా కలుసుకున్నాం. హ్యాపీగా విడిపోయాం. దీనికింత ప్రాముఖ్యత ఎందుకూ? రేపు మళ్ళీ కలుసుకోవచ్చు!" అంటోంది.

(కాదేదీ అమ్మాయిలకనర్హం)



చున్నాడు.

ఆ క్షణం చంద్రకాంత్‌కు పరుగున పోయి ఆనందమయిని చూడాలనిపించేది. ఆమె ఒడిలో తల పెట్టుకు పడుకుని బాధలన్నీ మరచిపోవాలనిపించేది.

అంతలో 'చంద్రకాంత్! అంతస్తుల తారతమ్యం మరువకు. మన వంశ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చే పని చేయకు' అని తండ్రి ఆత్మ ఘోషిస్తున్నట్లు అనిపించేది. అతని దేహాన్ని నిస్సత్తువ ఆవరించేది.

క్రిష్ణ మీద వెన్నెల పరుచుకుంది. వెన్నెల పడినందున క్రిష్ణలోని అలలు కదులుతుంటే వెన్నెల కదులుతున్నట్లుగా ఉంది.

ఆ వెన్నెల చూస్తే చాలు, చంద్రకాంత్ మదిలో, గతంలో క్రిష్ణ ఒడ్డున ఆనందమయి చేతిని ముద్దాడిన స్మృతి మెదులుతుంది. నిజానికా జ్ఞాపకాన్ని అతనెన్నడూ మరచింది లేదు. ఆ స్మృతి అతని హృదయంలో నిక్షిప్తమై ఎదసవ్వడిలా క్షణ క్షణం మెదులుతూనే ఉంటుంది.

ఆనందమయి జ్ఞాపకాలతో చంద్రకాంత్ హృదయానికి ఆనందం, ఆవేదన రెండూ కలిశాయి. అతను వెనక్కువాలి ఇసుకలో పడుకున్నాడు. ఆకాశంలో చుక్కలు మెరుస్తున్నాయి. చుక్కల మధ్య ఆనందమయి రూపు కినిపించింది. 'ఆమెను అందుకోవడం ఎలా? అందుకు నేనేం చేయాలి?' అని తనను తాను ప్రశ్నించుకున్నాడు.

ఆ ప్రశ్న అతని మస్తిష్కంలో ఎప్పుడూ ఉదయిస్తూనే ఉంటుంది. ఈసారి అతను ప్రశ్నించుకుని ఊరుకోలేదు. సమాధానం కోసం అన్వేషించాడు.

తండ్రి చనిపోతూ వంశ ప్రతిష్ఠ అనే ఇనుప తెరను తన మనసు పొరల్లో బలంగా దించి పోయాడు.

అసలు వంశ ప్రతిష్ఠ అంటే ఏమిటి? జమీందారు దర్పం చూపించి ఎదుటి వాళ్ళను అల్పులుగా చూడడమా? తను భగవదంశగా భావించి అహం చూపడమా? జనం హృదయాలకు దూరం కావడమా?

తన తండ్రికి తాగుడు, జూదం, వ్యభిచారం వంటి అవలక్షణాలుండేవి. అతనికి మనసు గురించి, మనుష్యుల గురించి ఆలోచించే తీరిక ఉండేది కాదు. తన కోసం తాను బ్రతికేవాడు. లక్షలు ఖర్చు పెట్టడం గొప్పగా భావించేవాడు. ఊరి వాళ్ళను దూరంగా ఉంచడం వంశ ప్రతిష్ఠగా తలచేవాడు.

కానీ తన పరిస్థితి వేరు. తనకు మనసుంది. ప్రేమించే హృదయం ఉంది. ప్రేమించిన మనిషిని దక్కించుకోవాలన్న తపన ఉంది. తండ్రి చెప్పిన అంతస్తుల తారతమ్యం పాటిస్తే తనకు అశాంతి శాశ్వతమవుతుంది.

అంతస్తులు అనేవి డబ్బునుబట్టి ఏర్పడ కూడదు. మంచి చెడులను బట్టి ఏర్పరచాలి. అలానే వంశ ప్రతిష్ఠకు వన్నె తేవడమంటే మనసు గొప్పదనం చూపించగలగడమే! అందరి ప్రేమను పొందగలగాలి. ఇంతవరకూ మూసి ఉంచిన మహల్ తలుపులు అందర్నీ దూరం చేసింది. ఇక వంశ ప్రతిష్ఠ ఇనుమడించేదెలా?

చంద్రకాంత్ జ్ఞాన నేత్రం తెరుచుకుంది.

మరునాడు ఆ గ్రామంలో డప్పు వేయబడింది.

ఊరు ఊరంతా మహల్ ముందు గుమిగూడింది. ఎప్పటిలా మహల్ తలుపులు మూతబడి లేవు. అందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు బార్లా తెరవబడి ఉన్నాయి.

చంద్రకాంత్ మహల్ మెట్లు దిగి క్రిందికి వచ్చాడు. అందరినీ లోపలకు ఆహ్వానించాడు. ఊరి జనం మహల్ ప్రాకారం దాటి తొలిసారి లోనికి అడుగెట్టారు.

"ఇంత కాలం మహల్ తలుపులు మూసి ఉంచి మీ అందరినీ దూరం చేసుకున్నాను. అందుకు సిగ్గుపడుతున్నాను. ఇప్పటివరకూ మేం నివాసమున్న ఈ మహల్‌ను ఈనాటి నుంచి గ్రామానికి అంకితమిస్తున్నాను. మా తండ్రి గారి పేరున భూపతి వర్మ విద్యాలయం'గా ఈ మహల్ మీకు సేవలు అందిస్తుంది" అని ప్రకటించాడు చంద్రకాంత్.

జనం అందరి హృదయాల్లో విస్మయానందాలు! అందరూ సంతోషంతో కరతాళ ధ్వనులు చేసారు. ఆ సవ్వడితో అంతవరకూ మహల్లో పేరుకుపోయిన నిశ్శబ్దం, నిర్లిప్తత మటుమాయమయ్యాయి.

"మరొక్క మాట. ఇక నుంచి నేనూ మీలో ఒకడినే! అందుకు సాక్ష్యంగా మీ మధ్యనున్న మా ధర్మదాసు కుమార్తె ఆనందమయిని అర్ధాంగిగా స్వీకరిస్తున్నాను" అని చంద్రకాంత్ ఆనందమయిని ఆహ్వానిస్తూ చేతులు చాపాడు.

జనం మధ్య నున్న ఆనందమయికి అది స్వప్నమో, సత్యమో అవగతం కాలేదు. ఆమె కళ్ళ నిండుగా ఆనంద భాష్పాలు, ఆమె మెల్లగా చంద్రకాంత్ దిశగా అడుగులు వేసింది.

చంద్రకాంత్ హృదయం ప్రశాంతమయింది. అశాంతి సుడిగుండం నుంచి శాంతి తీరం చేరిన భావన కలిగింది.

ఒకప్పుడు ఎంతో గంభీరంగా, భయానకంగా కనిపించిన మహల్ ఇప్పుడు అందరికీ అందంగా.... ఆహ్లాదంగా కనిపించింది. ఇప్పుడది మునుపటి రాజమహల్ కాదు.... ప్రేమ మహల్!

❋



## బాపూ నీ దీవెనలందించు!

వందనం బాపూ వందనం
శాంతి, సుహృద్భావాలె
తారకమంత్రంగా
జగత్తునే శాసించావు.
విపత్తులోను, విషాదంలోను
నీ మోమున చిరునవ్వు చెరగలేదు
ఇదెలా సాధ్యం మహాత్మా!
భేషజాలు, డాంబికాలు తెలీని
మహోన్నత వ్యక్తివి నీవు
ధన్యుడవు బాపూజీ
నీకు నీవే సాటి
ఆయుధం చేపట్టకుండా
ఆవేశానికి లోనుగాకుండా
ముష్కరులను గజగజలాడించావు
అందుకే నీవు మహాత్ముడివయ్యావు!
నిలిచి వుంటావు మా హృదయాలలో
ఎప్పటికి
టన్నుల మాటల కంటె
కాసింత ఆచరణ మేలన్నావు
అంటరాని తనం పాపమన్నావు
అందిర్ని అక్కున చేర్చుకున్నావు
సత్యాగ్రహమే వజ్రాయుధంగ
అహింసయే జీవిత పరమావధిగ
సత్యమే కవచకుండలముగ
జాతినే జాగృతం చేశావు
స్వరాజ్యం సాధించావు
వర్ణ, వర్గ విభేదాలు ఖేదమని
శాంతి, సహజీవనాలే మోదమని
ఎలుగెత్తి చాటావు!
మానవ సేవలో మాధవుడ్ని చూశావు.
కర్మవీరుడా నీకిదే మా నీరాజనం
దివినుండి నీ దీవెనలందించు
మంచిదారి మము నడిపించు!

-వి.ఎస్.ఆర్.మౌళి